సెమీస్‌లో ఓటమి

కాంస్య పతకానికి రేపు జర్మనీతో ఢీ

టోక్యో: భారత పురుషుల హాకీజట్టు ఫైనల్‌కు చేరడంలో విఫలమైంది. మంగళవారం జరిగిన తొలి సెమీఫైనల్లో భారత్ 2-5 గోల్స్ తేడాతో బెల్జియం చేతిలో పరాజయాన్ని చవిచూసింది. దీంతో 1980 తర్వాత స్వర్ణ పతకం సాధించాలన్న హాకీజట్టు ఆశలు అడియాశలయ్యాయి. టోక్యోలోని ఓయ్ హాకీ స్టేడియంలో హోరాహోరీగా సాగిన సెమీస్ తొలి రెండు అర్ధభాగాల్లో భారత్ బెల్జియంను సమర్థవంతంగా నిలవరించగలిగింది. కానీ ఆ తర్వాత మూడు, నాల్గో క్వార్టర్‌లలో పూర్తిగా చేతులెత్తేయడంతో బెల్జియం జట్టు పుంజుకుంది. బెల్జియంకు చెందిన అలెగ్జాండర్ హెండ్రిక్స్ హ్యాట్రిక్స్ గోల్స్‌తో చెలరేగి జట్టు గెలుపులో కీలకపాత్ర పోషించాడు. మ్యాచ్ ప్రారంభమైన 70సెకన్లలోనే బెల్జియం గోల్ చేయగా.. ఆ తర్వాత భారత్ 2 నిమిషాల్లోపే గోల్ కొట్టి స్కోర్‌ను సమం చేయడం విశేషం. హర్మన్‌ప్రీత్ సింగ్ 7వ నిమిషంలో మరో గోల్ కొట్టడంతో టీమిండియా తొలి క్వార్టర్‌లోనే 2-1 గోల్స్ ఆధిక్యతలోకి దూసుకెళ్లింది. రెండో క్వార్టర్‌లో బెల్జియం ఒక గోల్ చేయడంలో విరామ సమయానికి ఇరుజట్లు 2-2 గోల్స్‌తో సమంగా ఉన్నాయి. మూడో అర్ధభాగంలో గోల్స్ చేయడంలో నిరాశపరిచాయి. కానీ నాల్గో క్వార్టర్‌లో బెల్జియంను కట్టడి చేయడంలో మన డిఫెండర్లు ఘోరంగా విఫలమయ్యారు. దీంతో ఆ జట్టు వెంట వెంటనే పెనాల్టీ కార్నర్‌లను సాధిస్తూ భారత్‌పై ఒత్తిడి పెంచింది. మ్యాచ్ మొత్తంమీద బెల్జియం జట్టు 14 పెనాల్టీ కార్నర్‌లను సాధించడం విశేషం. ఇందులో ఏకంగా 8 పెనాల్టీ కార్నర్‌లను ఆ జట్టు నాల్గో క్వార్టర్‌లో సాధించి భారత్‌పై పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. అందులో ఓ పెనాల్టీ స్ట్రోక్ కూడా ఉంది. దీంతో బెల్జియం 5-2గోల్స్ తేడాతో భారత్‌పై విజయం సాధించి ఫైనల్లో ప్రవేశించింది. బెల్జియం జట్టులో హ్యాట్రిక్ గోల్స్ కొట్టిన హెండ్రిక్స్ ఈ టోర్నమెంట్‌లో మొత్తంలో 14 గోల్స్ కొట్టి ముందంజలో ఉన్నాడు. 2016 రియో ఒలింపిక్స్‌లోనూ బెల్జియం రజత పతకాన్ని గెలుచుకుంది.

కాంస్యానికి జర్మనీతో ఢీ..

సెమీస్‌లో ఓడిన మన్‌ప్రీత్ సేన కాంస్య పతక పోరులో జర్మనీతో తలపడనుంది. భారత్ 2-5 గోల్స్‌తో బెల్జియం చేతిలో ఓటమిపాలుకాగా.. రెండో సెమీస్‌లో జర్మనీ 1-3 గోల్స్ తేడాతో ఆస్ట్రేలియా చేతిలో పరాజయాన్ని చవిచూసింది. దీంతో గురువారం(5న) జరగనున్న కాంస్య పతక పోటీ భారత్-జర్మనీ జట్ల మధ్య, స్వర్ణ పతకానికి బెల్జియం-ఆస్ట్రేలియా జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి.

ప్రధాని ప్రశంసలు..

పురుషుల హాకీ జట్టుకు ప్రధాని నరేంద్రమోడీ అండగా నిలిచారు. గెలుపోటములు జీవితంలో సహజమని, సెమీస్‌లో బెల్జియంపై సామర్థ్యం మేరకు అత్యుత్తమంగా పోరాడారని కొనియాడారు. మ్యాచ్ ముగిసిన తర్వాత మోడీ ఫోన్‌లో కెప్టెన్ మన్‌ప్రీత్ సింగ్‌తో మాట్లాడుతూ.. తర్వాతి మ్యాచ్, భవిష్యత్తు సిరీసుల్లో గెలవాలని కోరుకుంటున్నా... మన ఆటగాళ్లను చూసి భారత్ గర్విస్తోంది.. ఒలింపిక్స్‌లో టీమిండియా ప్రదర్శన చాలా బాగుంది, కాంస్య పోరులో రాణించాలని ఆకాంక్షించారు.

నేటి ఒలింపిక్స్‌లో భారత్...

అథ్లెటిక్స్: ఉ.5.35: జావెలిన్ త్రో పురుషుల విభాగం గ్రూప్-ఏ క్వాలిఫికేషన్ (నీరజ్ చోప్రా)
ఉ.7.05: జావెలిన్ త్రో క్వాలిఫికేషన్ గ్రూప్-బి(శివ్‌పాల్ సింగ్)
గోల్ఫ్: ఉ.5.55: మహిళల వ్యక్తిగత స్ట్రోక్ ప్లే రౌండ్-1(అదితి అశోక్)
ఉ.7.39: మహిళల వ్యక్తిగత స్ట్రోక్ ప్లే రౌండ్-1(దీక్షా దగర్)
రెజ్లింగ్: ఉ.8.00: పురుషుల ఫ్రిస్టైల్ (57కిలోలు) క్వార్టర్‌ఫైనల్స్ (రవికుమార్ × ఆస్కార్(కొలంబియా)
ఉ.8.00: మహిళల ఫ్రిస్టైల్ (57కిలోలు) క్వార్టర్‌ఫైనల్స్ (అన్షు మాలిక్ ×కరక్సినా(బెలారస్)
ఉ.8.00: పురుషుల ఫ్రిస్టైల్ (86కిలోలు) క్వార్టర్‌ఫైనల్స్ (దీపక్ పునియా × అగిమోర్(నైజీరియా)
బాక్సింగ్: ఉ.11.00: మహిళల వెల్టర్ (64-69కిలోలు) సెమీఫైనల్స్ (లౌలీనా × బుసెనాజ్(టర్కీ)
హాకీ: మ.3.30: మహిళల సెమీఫైనల్స్ (భారత్ × అర్జెంటీనా)

పతకాల పట్టిక

వ.స	దేశం	స్వ	ర	కా	మొ
1.	చైనా	32	21	16	69
2.	అమెరికా	24	28	21	73
3.	జపాన్	19	6	11	36
4.	ఆస్ట్రేలియా	14	4	15	33
5.	ఆర్‌ఓసి(రష్యా)	13	21	18	52
6.	బ్రిటన్	13	17	13	43
7.	జర్మనీ	8	8	14	30
8.	ఫ్రాన్స్	6	10	8	24
9.	నెదర్లాండ్స్	6	7	7	20
10.	ద.కొరియ	6	4	9	19
64.	భారత్	0	1	1	2

సింధుకు సన్మానం

న్యూఢిల్లీ: టోక్యో ఒలింపిక్స్ మహిళల బ్యాడ్మింటన్ సింగిల్స్ విభాగంలో కాంస్య పతకం సాధించి స్వదేశానికి తిరిగి వచ్చిన తెలుగు తేజం పివి సింధును పలువురు కేంద్రమంత్రులు సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, నిర్మలా సీతారామన్, అనురాగ్ ఠాకూర్, నిశిత్ ప్రమాణిక్ పాల్గొని సింధును పొగడ్తలతో ముంచెత్తారు. కఠోర శ్రమకు ప్రతిఫలంగా సింధు వరుసగా రెండోసారి ఒలింపిక్ పతకం సాధించడం గర్వకారణమని కిషన్‌రెడ్డి ప్రశంసించగా.. నిరంతర సాధన, పట్టుదల, కుటుంబ సహకారం, కోచ్, సహాయకుల మద్దతుతో సింధు ఈ అపూర్వ విజయాన్ని సొంతం చేసుకుందని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అభినందించారు. యువతకు సింధు ఆదర్శమని సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ ప్రశంసించారు. సింధు విజయంలో కీలక పాత్ర పోషించిన కోచ్ పార్క్ తెసాంగ్‌ను కూడా మంత్రులు ఘనంగా సన్మానించారు.

సింధుకు రూ.30లక్షలు: ఎపి ప్రభుత్వం

ఒలింపిక్స్‌లో వరుసగా రెండో పతకం సాధించి చరిత్ర సృష్టించిన పివి సింధుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.30 లక్షల నగదు బహుమతి ప్రకటించింది. రాష్ట్ర క్రీడా విధానంలో భాగంగా ఆ నగదు బహుమతి ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు. ఏపి క్రీడా విధానం ప్రకారం స్వర్ణ పతక విజేతకు రూ.75 లక్షలు, రజితం గెలిస్తే రూ.50 లక్షలు, ఇక కాంస్య పతకం గెలిచిన రాష్ట్ర అథ్లెట్‌కు రూ.30 లక్షలు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే.

కెప్టెన్సీకి పరీక్ష

నేటినుంచే భారత్, ఇంగ్లండ్ తొలి టెస్ట్

లండన్: భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. ఐసిసి ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ రెండో ఎడిషన్‌లో ఇరుజట్ల తలపడడం ఇదే ప్రథమం. దీంతో రెండు జట్లు గెలుపుకు హోరాహోరీగా తలపడడం ఖాయం. ఓపెనర్ కేఎల్ రాహుల్ ప్రస్తుతం మిడిలార్డర్‌లో ఆడేందుకు ఆసక్తి చూపిస్తున్నా.. గాయం కారణంగా మయాంక్ అగర్వాల్ ఈ టెస్టుకు దూరం కావడంతో జట్టు మేనేజ్‌మెంట్ అతడిని ఓపెనర్‌గా ప్రమోట్ చేయనుంది. ఈ ఏడాది భారత పర్యటనలో ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌ను 1-3తో చేజార్చుకున్న సంగతి తెలిసిందే. దీంతో స్వదేశంలో ఎలాగైనా భారత జట్టుపై పైచేయి సాధించాలని జో రూట్ సేన ఉవ్విళ్లూరుతుండగా.. ఐసిసి ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో ఓటమికి ధీటుగా బదులు చెప్పాలని కోహ్లి సేన ఎదురుచూస్తోంది.

మ. 3.30ని.ల నుంచి సోనీ స్పోర్ట్స్‌లో

డబ్ల్యుటిసి ఫైనల్‌కు ముందు జరిగిన టెస్టు సిరీస్‌లో ఇంగ్లండ్‌జట్టు న్యూజిలాండ్ చేతిలో ఓడింది.

జట్ల అంచనా:

భారత్: కోహ్లి(కెప్టెన్), రాహుల్, పుజారా, రహానే, ఈశ్వరన్, విహారి, అశ్విన్, జడేజా, అక్షర్ పటేల్, రిషబ్ పంత్/సాహా(వికెట్ కీపర్లు), బుమ్రా, ఇషాంత్, షమీ, సిరాజ్, శార్దూల్ ఠాకూర్, ఉమేశ్.

ఇంగ్లండ్: రూట్(కెప్టెన్), బర్న్స్, సిబ్లే, బట్లర్, మార్క్ వుడ్, సామ్ కరన్, జేమ్స్ ఆండర్సన్, బెయిర్‌స్టో, బెస్, బ్రాడ్, క్రాలే, హమీద్, లారెన్స్, లీచ్, పోప్, రాబిన్‌సన్, ఓవర్టన్.

షెడ్యూల్..

తొలి టెస్టు : ఆగస్టు 4- 8(నాటింగ్‌హామ్)
రెండో టెస్టు : ఆగస్టు 12- 16(లండన్)
మూడో టెస్టు : ఆగస్టు 25- 29(లీడ్స్)
నాలుగో టెస్టు : సెప్టెంబర్ 2-6(లండన్)
ఐదో టెస్టు : సెప్టెంబర్ 10-14(మాంచెస్టర్)

అమెరికా స్టార్ జిమ్నాస్ట్ సిమోనా బైల్స్ బ్యాలెన్స్ భీమ్‌లో కాంస్య పతకాన్ని చేజిక్కించుకుంది. మంగళవారం జరిగిన బ్యాలెన్స్ భీమ్ విభాగం ఫైనల్లో బైల్స్ మూడో స్థానంలో నిలిచింది. ఇంతకుముందు మానసిక సమస్యల కారణంగా జిమ్నాస్టిక్స్ ఇతర ఈవెంట్‌లనుంచి ఆమె వైదొలిగిన సంగతి తెలిసిందే. ఈ పోటీలో చైనాకే చెందిన గుయాన్ చెన్ చెన్ స్వర్ణం, టంగ్ క్షీజింగ్ రజిత పతకాలను సాధించారు.

థాంప్సన్ డబుల్.. డబుల్..

200మీ. స్ప్రింట్ స్వర్ణం కైవసం

జమైకాకు చెందిన ఎలీనా థాంప్సన్ హెరాహ్ టోక్యో ఒలింపిక్స్‌లో వరుసగా రెండో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఇప్పటికే 100మీ. స్ప్రింట్‌లో స్వర్ణం నెగ్గిన థాంప్సన్.. మంగళవారం జరిగిన 200మీ. పరుగు ఫైనల్లో 21.53సెకన్లలో గమ్యానికి చేరి వరుసగా రెండో బంగారు పతకాన్ని తన ఖాతాలో వేసుకుంది. 2016 రియో ఒలింపిక్స్‌లోనూ థాంప్సన్ 100మీ. 200మీ. స్ప్రింట్‌లలో విజేతగా నిలువగా.. తాజాగా టోక్యో ఒలింపిక్స్‌లోనూ ఈ రెండు విభాగాల్లోనూ థాంప్సన్ విజేతగా నిలిచి రికార్డు నెలకొల్పింది. దీంతో రెండు ఒలింపిక్స్‌లో కలిపి 4 స్వర్ణ పతకాలను తన ఖాతాలో వేసుకున్నట్లయ్యింది. ఇదే విభాగంలో నమీబియా టీనేజర్ క్రిస్టినే 21.81సెకన్లు రజితం, అమెరికాకు చెందిన జి. థామస్ 21.87సెకన్లలో గమ్యానికి చేరి కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. ఇక 1988 సియోల్ ఒలింపిక్స్‌లో ఫ్లోరెన్స్ 21.34సెకన్లతో నెలకొల్పిన ప్రపంచ రికార్డును థాంప్సన్ అధిగమించక రెండోస్థానానికే పరిమితమైంది.

ఫైనల్‌కు చేరని షాట్‌పుటర్ తేజిందర్ పాల్

ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో భారత్‌కు నిరాశే ఎదురైంది. పురుషుల విభాగం షాట్‌పుట్‌లో తేజిందర్‌పాల్ సింగ్ తూర్ ఫైనల్‌కు అర్హత సాధించలేకపోయాడు. షాట్‌పుట్ గ్రూప్-ఏ క్వాలిఫికేషన్ రౌండ్ తొలి ప్రయత్నంలో గుండును 19.99మీటర్ల దూరం విసిరాడు. కానీ ఆ తర్వాత రెండు ప్రయత్నాల్లోనూ విఫలమయ్యాడు. దీంతో 13వ స్థానంలో నిలిచి ఫైనల్ బెర్త్ సాధించలేకపోయాడు. ఈ గ్రూప్‌లో న్యూజిలాండ్‌కు చెందిన టోమస్ వాల్ష్ 21.49 మీటర్ల దూరంతో టాప్‌లో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించాడు.

రెజ్లర్ సోనమ్ మాలిక్‌కు షాక్

మహిళల రెజ్లింగ్ పోటీలో సోనమ్ మాలిక్ అనూహ్యంగా పరాజయాన్ని చవిచూసింది. మంగళవారం జరిగిన 62 కిలోల విభాగం క్వార్టర్‌ఫైనల్ పోటీలో 19ఏళ్ల యువ రెజ్లర్ సోనమ్ మాలిక్ తొలిరౌండ్లోనే ఓటమి పాలైంది. గెలవాల్సిన మ్యాచును ఆఖరి 35 సెకన్లలో ఒత్తిడికి గురై ఓటమిపాలైంది. మంగోలియాకు చెందిన బొలొర్తుయా ఖురెలుపై తొలి మూడు నిమిషాల్లోనే 2-0 పాయింట్ల ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత దూకుడు తగ్గించి రక్షణాత్మక విధానం ఎంచుకుంది. అదే ఆమె కొంప ముంచింది. ఆట మరో 35 సెకన్లలో ముగుస్తుందనగా ఆసియా రజత పతక విజేతైన బొలొర్తుయా.. సోనమ్‌ను ఎత్తిపడేసింది. దాంతో స్కోరు 2-2తో సమమైంది. ఆఖరి పాయింట్ చేసింది మంగోలియన్ కాబట్టి న్యాయనిర్ణేతలు ఆమెనే విజేతగా ప్రకటించారు. సోనమ్‌కు ఇదే తొలి ఒలింపిక్స్ కాగా.. 2017, 2019లో క్యాడెట్ ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. బుధవారం రవి దహియా (75కిలోలు), దీపక్ పునియా (86కిలోలు), అన్షు మాలిక్ (57కిలోలు) బరిలోకి దిగనున్నారు.

నిజాయతీకి బహుమతి



అనంతయ్య కిరాణాకొట్టుకు ఆ చుట్టు పక్కల మంచి పేరుంది. ఆ కొట్టు పక్క ఇంట్లోనే శ్రావ్య అనే పాప కుటుంబం ఉండేది. ఏదైనా వస్తువులు కొనేందుకు ఆ పాప తన కొట్టుకు వచ్చిన ప్రతిసారీ అనంతయ్య ఆమెకు బెల్లం ముక్కో, చాక్లెట్టో ఇచ్చేవాడు. ఒకసారి శ్రావ్య అనంతయ్య కొట్టుకు వచ్చి నూట నలభై రూపాయల సరుకులు కొని, రెండు వందల నోటు ఇచ్చింది. చిల్లర తీసుకుని, ఇంటికెళ్ళి చూసుకుంటే పది రూపాయలు ఎక్కువ వచ్చింది. వెంటనే అనంతయ్య దగ్గరకు వచ్చింది శ్రావ్య. ఆ పది రూపాయలు ఆయనకు ఇచ్చేసింది. మర్నాడు మధ్యాహ్నం అనంతయ్య కొట్టుకు శ్రావ్య వెళ్లినప్పుడు ఆమెను తమ ఇంటికి తీసుకెళ్లారు అనంతయ్య దంపతులు. కడుపునిండా భోజనం పెట్టి, బట్టలు, ఆట వస్తువులు ఇచ్చారు. ఎందుకని అడిగితే 'పాపా చిన్నపిల్లవైనా నీ నిజాయతీ మాకు బాగా నచ్చింది. భవిష్యత్తులో కూడా నువ్వు ఇలాగే నిజాయతీపరురాలిగా ఉండాలి. నిజాయతీగా ఉంటే ఎంత ప్రయోజనమో నీకు తెలియాలనే మేము ఇలా చేశాం' అన్నాడు.

- కళ్ళేపల్లి తిరుమలరావు, మచిలీపట్నం

దారి చూపండి

పిల్లలూ ఇక్కడో గుర్రం అడవికి వెళ్లే మార్గం నుంచి బయటకు వచ్చేసింది. అది మళ్లీ అడవికి వెళ్లేలా మీరు దారి చూపండి.





లెక్కలు చేద్దామా!

పిల్లలూ కింద కొన్ని పండ్ల బొమ్మలు ఉన్నాయి కదా. వాటిని అంకెలుగా గుర్తించి గణించండి.

సమాధానం : 38

నేను గీసిన బొమ్మ

ఎస్ లావణ్య, 5వ తరగతి.

మీకోసం

వంకాయలు ఉడుకుతున్నప్పుడు కొద్దిగా పసుపు, పాలు పోస్తే కూర కసరెక్కదు.

జీవన సౌరభం

విజయం కలిగిందని విర్రవీగకు. అపజయం కలిగిందని నిరాశపడకు. ఎందుకంటే విజయం అంతం కాదు. అపజయం చివరిమెట్టు కాదు.

JEEVANA జీవన the family

నిర్వైర్ ... ఏడు నెలల క్రితం దాకా చాలా మామూలు యువకుడు. సామాన్య ప్రజల కష్టనష్టాల గురించి ఏమాత్రం తెలియని వాడు. జీవితం అంటే వడ్డించిన విస్తరి అని భావించినవాడు. సరదాగా ఓ రోజు ఢిల్లీ సరిహద్దుల్లోని రైతుల పోరాటం చూడటానికి వెళ్లాడు. ఆశ్చర్యపోయాడు. తనకు తెలియని జీవితం, ఆ జీవితానికి సంబంధించిన పోరాటం తనచుట్టూ చాలానే ఉందని గ్రహించాడు. ఏడు నెలలుగా ఆ రైతులతోనే ఉన్నాడు. తనకు చేతనైన సహాయం అందిస్తూ ... రైతులకు అండగా నిలుస్తున్నాడు.

చూడటానికి వచ్చి.. రైతులతో కలిసి ...

ఢిల్లీ సరిహద్దుల్లో రైతన్నలు చేస్తున్న పోరాటం ఎప్పటివరకు కొనసాగుతుంది? అని నగరవాసులను ప్రశ్నిస్తే 'మూడు వ్యవసాయ నల్ల చట్టాలు రద్దయ్యే వరకు, కనీస మద్దతు ధర లభించే వరకు' అని టక్కున చెబుతారు. అదే ప్రశ్న 'మీరు ఇప్పటికే 8 నెలల నుంచి ఇక్కడ ఉన్నారు. ఇంకెంత కాలం ఈ పోరాటం కొనసాగిస్తారు?' అని రైతన్నలను అడిగితే మాత్రం 'మనకు అవసరమైనంత కాలం' అంటారు. కేంద్రంలో ఉన్న పాలకుల పట్టనితనాన్ని రైతులు గ్రహించారు. అందుకే వారు ఎంత నష్టపోతున్నా ఇక్కడే ఉండిపోవడానికి సిద్ధమయ్యారు. ఈ సమయంలో వారిలో ఉన్న గొప్ప సహనం మాత్రమే కాదు, ఇతరులను ప్రభావితం చేస్తున్న వారి ధైర్యాన్ని చూస్తున్నాం' అంటాడు నిర్వైర్.

హైస్కూల్ గ్రాడ్యుయేట్ అయిన నిర్వైర్ జలంధర్ నివాసి. టిక్రీ సరిహద్దు ప్రాంత రైతు నిరసనలను ప్రత్యక్షంగా చూసేందుకు ఒకరోజు సమయాన్ని కేటాయించి ఇక్కడకు వచ్చాడు. అలా 2021 జనవరి 1న వచ్చిన అతడు ఏడు నెలలుగా అక్కడే ఉండిపోయాడు. ఉన్నత మధ్య తరగతి కుటుంబానికి చెందిన నిర్వైర్ సొంత సౌలభ్యాన్ని మించి దేన్నీ లెక్కచేసేవాడు కాదు. 'కాని ఎప్పుడైతే రైతు నిరసనలు మొదలయ్యాయో నా ఆలోచనలు పూర్తిగా మారిపోయాయి' అంటాడు. అతని మాటల్లో చెప్పాలంటే.. 'నేను మొట్టమొదట రైతులు ఇక్కడ రాత్రులు నిద్రపోవడం గురించి తీవ్రంగా ఆలోచించాను. ముసలివారైన రైతులు ఇంత చలిరాత్రుల్లో ఎలా ఉంటున్నారు? అన్న ప్రశ్న నన్ను విపరీతంగా వేధించేది. చాలాసార్లు అమ్మానాన్నను ఢిల్లీ వెళతానని అడిగేవాడిని. కాని వారు నిరాకరించేవారు. అనుకోకుండా వచ్చిన ఓ సదవకాశం నన్ను న్యూ ఇయర్ రోజున ఇక్కడకు చేర్చింది. రైతులకు పండ్లు పంచేందుకు వెళుతున్నానని చెప్పినప్పుడు అమ్మానాన్న ఒప్పుకున్నారు. ఆ కార్యక్రమం పూర్తయిన తరువాత రాత్రి సమయంలో దగ్గరలో ఉన్న ఓ హోటల్‌లో బస చేశాను. అయితే ఎంతసేపటికీ నిద్ర పట్టలేదు. ఏవిధమైన రక్షణ సదుపాయాలు లేని గుడారాల్లో గజగజ వణికే చలిలో రైతన్నలు నిద్రలేని రాత్రులు గడుపుతుంటే వెచ్చని వాతావరణం ఉన్న ఈ గదిలో నేను ఎలా నిద్రపోగలను అనుకున్నాను. అంతే హోటల్ గది నుంచి ఇంటికి వెళ్లాలనిపించలేదు. తిరిగి టిక్రీ సరిహద్దు చేరుకున్నాను. అక్కడ రైతు వార్తల కోసం 'ట్రాలీ టైమ్స్' పత్రిక నిర్వహిస్తున్న టెంట్ దగ్గరకు వెళ్లాను. అక్కడ ఉన్న వారిని నాకు కూడా అందులో స్థానం ఇవ్వమని కోరాను. అప్పటివరకు నేను వారికి తెలియదు. అయినా నన్ను సాదరంగా ఆహ్వానించారు. అప్పుడు నాకు, నా ఇంటికి వచ్చానన్న భావం కలిగింది' అంటూ ఆనాటి రోజులను గుర్తుచేసుకున్నాడు. ఆ తరువాత టిక్రీ సరిహద్దు ప్రాంతంలో ఎన్నో పనుల్లో అతను భాగస్వామ్యమయ్యాడు. 'షాహిద్ భగత్ సింగ్ లైబ్రరీ' నిర్వాహకుడుగా ఉదయం 5 గంటల నుంచి అతని దినచర్య ప్రారంభమయ్యేది. 'ఇక్కడ ఉండడం ఎంత కష్టంగా ఉండేదో ఎలా చెప్పగలను.. మనుషులు, దోమలు ఒకే గుడారంలో నివసిస్తున్నట్లుగా ఉండేది. నీళ్ల కోసం కొన్ని కిలోమీటర్లు ప్రయాణించాల్సి వచ్చేది. భూగర్భ జలం చాలా తక్కువగా లభించేది. దీంతో ప్రతిరోజూ తాగునీటి కష్టాలు తప్పేవి కావు. ఇంత దుర్భర వాతావరణంలో కూడా నేను చాలా సంతోషంగా ఉండేవాడిని. ఎందుకంటే నా జీవితంలో మొట్టమొదటిసారి ఏది నిజంగా ముఖ్యమైనది, ఏది కాదు అనేదానికి సమాధానం దొరికింది. జలంధర్‌లో ఉండేటప్పుడు రూ.1000 ఖరీదు గల ఫోను కవర్ ఆన్‌లైన్‌లో తెప్పించుకునేందుకు ఎప్పుడూ రెండు సార్లు ఆలోచించలేదు. కాని ఇక్కడకు వచ్చాక ఆ వెయ్యి ఎంత విలువైనది, దాంతో ఎంతమంది ఆకలి తీర్చవచ్చో తెలుసుకున్నాను. మరో విషయం కూడా ఇక్కడకు వచ్చాకే తెలిసింది. రూ.12 వేల అప్పు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని చూశాను. అప్పుడు.. నేను నా స్నేహితులు కలసి రెస్టారెంటులో భోజనానికి అంతకంటే ఎక్కువ ఖర్చు పెట్టడం ఎప్పుడైనా ఆ రైతు కొడుకు చూసి ఉంటే ఎలా భావిస్తాడు? అనుకున్నాను. మనకు అన్నింటి ధరలు తెలుసు... కాని వాటి విలువ అంచనా వేయలేమని అర్థమైంది. అంతేకాదు, వాటి మధ్య గల అంతరం తెలిసింది. నేను ఎంతలా అనుభవిస్తున్నాను.. చాలా తక్కువలో ఎంతమంది జీవిస్తున్నారో ప్రత్యక్ష అనుభవం ద్వారా తెలుసుకున్నాను' అంటాడు. 'మా పాఠశాలలు మమ్మల్ని రోబోలుగా మారుస్తున్నాయి. మా ఆలోచనలు చాలా చిన్నవయసులోనే మా సౌలభ్యం కోసం జీవించేలా ఉంటాయి. అందుకే దేశంలో ధనవంతులు, మరింత ధనవంతులుగా, పేదవారు మరింత పేదవారుగా రూపాంతరం చెందుతున్న వ్యవస్థను ప్రశ్నించం' అంటాడు. ఇంకా మా తరం మా కోసం పోరాటం చేయదు. ఇతరుల కోసమూ పోరాటం చేయదు. ఎందుకంటే మమ్మల్ని మేము విలువైన వారిగా భావించుకోం. యంత్రంలా పనిచేయాలనే చూస్తాం. ఆ కారణంగా ఇతరులకు విలువ ఇవ్వడం, శ్రద్ధ చూపడం వంటివి చేయం' అంటాడు. సందర్భనార్థం ఈ పోరాట ప్రాంతానికి వచ్చి రైతులతో ఫొటోలు దిగినంత మాత్రాన మీరు ఈ పోరాట కార్యకర్తలవ్వరు. ఎన్నో కష్టనష్టాలనెదుర్కొంటేనే ఇక్కడ నిలబడగలరు. ఫ్రెండ్స్ గ్రూపులకు రైతు ఫొటోలు షేర్ చేస్తే వారి దగ్గర నుంచి వచ్చే స్పందనలు మనకు సంతోషాన్ని ఇవ్వవచ్చు. కాని అదే సరిపోదు. అంతకు మించి చేయాలనుకున్నాను. అందుకే ఇక్కడే ఉండిపోయాను. 'ఇప్పటికే చేయగలిగినంతా చేశావు. ఇంకెప్పుడు ఇంటికి వస్తావు?' అని నా ఫ్రెండ్స్ అడుగుతుంటారు. అయితే నేను ఏం చెప్పినా అర్థం చేసుకునే స్థితిలో వారు లేరు." ఈ పరిస్థితుల్లో నిర్వైర్, అతని స్నేహితుల్లో కొంతమందికి దూరమయ్యాడు. అయితేనేం టిక్రీ సరిహద్దు వద్ద లెక్కకు మించి స్నేహితులకు దగ్గరయ్యాడు. ఆ స్నేహితులు అతని కంటే వయసులో ఎంతో పెద్దవారు. వారితో రాజకీయాంశాలు, సమాజం, సంస్కృతి వంటి అంశాలపై అర్ధరాత్రుల వరకు సుదీర్ఘ చర్చలు జరుపుతూ అపరిమిత జ్ఞానం సొంతం చేసుకుంటున్నాడు. కోవిడ్ రెండో దశ ఢిల్లీని కబళించిన వేళ 'ట్రోలీ టైమ్స్' బృందంతో కలసి తాజా ఆహారాన్ని వందలకొలది కుటుంబాలకు అందించాడు. వారంతా తమకోసం ఆహారం సమకూర్చుకోలేని నిరుపేద కుటుంబాల వారే. 'ఎంతోమందిలా కెనడా వంటి దేశాలకు వెళ్లడం నా జీవితం లక్ష్యం కాదు. అట్టడుగు ప్రజల భారతాన్ని నిర్మించాలి. ఈ నిరసన ముగిసినా ఇక్కడ కలిసిన వారు మాత్రం నా హృదయంలో శాశ్వతంగా ఉండిపోతారు' అంటాడు. విలాసవంత జీవితం అనుభవించిన ఈ యువకుడు ఇప్పుడు సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో జీవిస్తూ భవిష్యత్తు కోసం ఆలోచిస్తున్నాడు.

ఇ-వేలం - కాంకస్ట్ స్టీల్ & పవర్ లిమిటెడ్ (ఇన్ లిక్విడేషన్)
ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంకర్రప్టసీ కోడ్, 2016 క్రింద ఆస్తుల విక్రయం

లిక్విడేటర్ ద్వారా ఏర్పాటుకాబడిన లిక్విడేషన్ ఎస్టేట్ ఏర్పాటు భాగంగా కాంకస్ట్ స్టీల్ & పవర్ లిమిటెడ్ (ఇన్ లిక్విడేషన్) ద్వారా సొంతమైన అస్సెట్స్ మరియు ఆస్తుల విక్రయం, హానరబుల్ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, కోల్‌కత బెంచ్ వైడ్ ఆర్డర్ 26 సెప్టెంబర్ 2018 తేదిన నియమించబడింది.
ఆసక్తిగల అభ్యర్థులు వివరణాత్మక EOI ప్రాసెస్ డాక్యుమెంట్ మరియు అస్సెట్ విక్రయం ప్రాసెస్ మెమొరిండం కార్పోరేట్ డెబ్టార్ వెబ్‌సైట్ https://concastispat.com/nclt.html మరియు ఇ-వేలం వెబ్‌సైట్ https://ncltauction.auctiontiger.net మీద అప్‌లోడ్ చేయబడింది.
వేలం విక్రయం ఇ-వేలం ప్లాట్‌ఫారం (ప్రతి 15 నిమిషాలు అపరిమిత పొడగింపు) https://ncltauction.auctiontiger.net ద్వారా జరుగును.

అస్సెట్ లాట్	విక్రయం పద్ధతి	తనిఖీ తేది	వేలం తేది మరియు సమయం	బయానా మొత్తం & దాఖలుకు గడువు	ఫ్లోర్ ప్రైస్
అస్సెట్ లాట్ నం.1- బంకుర యూనిట్	స్వతంత్ర పద్ధతి	ఆగష్టు 20, 2021 లోపు	ఆగష్టు 23, 2021 ఉ.11:01 నుండి ఆగష్టు 23, 2021న 18:00 గం.ల వరకు	ఐఎన్‌ఆర్ 11 కోట్లు లేదా ఆగష్టు 19, 2021 లో